సభకు భారీగా తరలిరావాలి

పోతులబోగుడలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

వట్‌పల్లి, ఏప్రిల్ 10 : 16న జరిగే కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నియోజకవర్గ ముఖ్య నాయకులకు అదేశించారు. మండల పరిధిలోని పోతులబోగుడలో బుధవారం సాయంత్రం నియోజకవర్గ ముఖ్యనాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అందోల్ నియోజకవర్గంలో అందరం కలిసి కట్టుగా పనిచేసీ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు జైపాల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు బాలయ్య, రామగౌడ్, సాయికుమార్, రత్నంగౌడ్, సిద్దన్న, బస్వారాజ్ పాటిల్, లక్ష్మీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు

వట్‌పల్లి, ఏప్రిల్ 10 : పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శుభాకాంక్షలు తెలిపారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

రేజింతల్ ఆరోగ్య ఉప కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్న వైద్యాధికారులు

న్యాల్‌కల్, ఏప్రిల్ 10 : ప్రస్తుత ఎండకాలంలో వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని మండలంలోని మిర్జాపూర్(బి) వైద్యాధికారి నృపేన్ చక్రవర్తి అన్నారు. బుధవారం మండలంలోని రేజింతల్, మిర్జాపూర్(బి) గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో పరిసరాల శుభ్రత, ఆరోగ్య, పోషక విలువలతో పాటు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయా కేంద్రాల్లోని గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు, ప్రజలకు వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది శ్యామల, మల్లికార్జున్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

కందిలో సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేస్తున్న లక్ష్మయ్య

కంది, ఏప్రిల్ 10 : మండల కేంద్రమైన కందిలో బుధవారం ఓ వ్యక్తి సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. తహసీల్ కార్యాలయ సమీపంలోని బీఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి దూకుతానంటూ కాశీపూర్‌కు చెందిన లక్ష్మయ్య బెదిరింపులకు దిగాడు. తనకు 40 ఏండ్ల కింద కాశీపూర్‌లో ఇంటి స్థలం ఇచ్చారని, దానికి సంబంధించిన సర్టిఫికెట్‌ను పూర్తిగా ఎలుకలు కొట్టేశాయని, తనకు మరో సర్టిఫికెట్ లేదా ప్రూ కాపీని ఇవ్వాలని లేదం టే దూకేస్తానంటూ బెదిరించాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని నచ్చజెప్పడంతో లక్ష్మయ్య టవర్ దిగాడు.

గృహ జ్యోతి అమలులో అధికారుల విఫలం

జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారులతో సీపీఐ కార్యదర్శి

కోహీర్, ఏప్రిల్ 10 : గృహజ్యోతి పథకం అమలు చేయడంలో మున్సిపల్, విద్యుత్ శాఖాధికారులు విఫలమయ్యారని సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సింహులు ఆరోపించారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులను నిలదీశారు. ప్రజాపాలన పేరుతో దరఖాస్తులను స్వీకరించిన అధికారులు వాటిని ఎందుకు ఎంట్రీ చేయలేదని మండిపడ్డారు. రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పినా ఇంత వరకు చాలా మందికి వర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అమినా, సు రేశ్, ప్రకాశ్, నర్సింహులు, సుమిత్ర రాజ్, ఏసు రత్నం, ఇస్మాయిల్, రఫీ, ఆనంద్, రాములు ఉన్నారు.

వేసవి సెలవుల్లో పిల్లలు జాగ్రత్త

చెరువుల దగ్గర హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన ఎస్సైరాజేందర్ రెడ్డి

ఝరాసంగం, ఏప్రిల్ 10 : రానున్న వేసవి సెలవుల్లో పిల్లలు సరదాల కోసం లోతుగా ఉన్న చెరువులు, బావుల్లో ఈతకు, చేపలు పట్టుటకు వెళ్తుంటారు వారి పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, లేదంటే ప్రాణ హాని జరిగే అవకాశాలున్నాయని ఝరాసంగం ఎస్సై రాజేందర్ రెడ్డి హెచ్చరికలు

ఎస్సై రాజేందర్ రెడ్డి

జారీ చేశారు. బుధవారం మండల పరిధిలోని చిలేపల్లి, జీర్లపల్లి, ఏడాకులపల్లి చెరువుల దగ్గర ఎస్సై పోలీసు సిబ్బందితో కలిసి ప్రమాదకర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

ఈటల సమక్షంలో బీజేపీలో చేరికలు

బీజేపీలో చేరుతున్న గడ్డపోతారం గ్రామానికి చెందిన నాయకులు

జిన్నారం, ఏప్రిల్ 10 : గడ్డపోతారం గ్రామానికి చెందిన పలువురు బీజేపీలో చేరా రు. బుధవారం బీజేపీ సీనియర్ నాయకుడు కే నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఎస్‌పీ పార్టీల నుంచి దాదాపు యాభై మంది బీజేపీనేత ఈటల రాజేందర్ సమక్షంలో చే రారు. పార్టీలో చేరిన వారిలో మద్దూరి లక్ష్మణ్‌రావు, ఎంపీ శివశంకర్, ఎంపీ బాల య్య, మాణిక్యం, ఓంకార్, యాదగిరి, శ్రీశైలం, సత్యనారాయణ, శ్రీకాంత్, సూరజ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దూరిరాజు, అగ్రారం శంకర్, మహేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కుమ్మరి శ్రీనివాస్‌కు పార్టీ కండువా వేస్తున్న భూపాల్‌రెడ్డి

కల్హేర్, ఏప్రిల్ 10 : పదేండ్లలో కేసీఆర్ అన్ని వర్గాలు, రంగాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లారని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఖానాపూర్ కే లోని తన నివాస గృహంలో దివ్యాంగుల మండలాధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నాలుగు నెలల్లోనే వ్యతిరేకం ఎదురవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు సుధాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టయ్య, మాజీ వార్డు మెంబర్ బాలరాజు, నాయకులు అంజయ్యసాగర్, వడ్ల వెంకట్, బషీర్, ఎరుకల ఎల్ల య్య ఉన్నారు.

కార్యకర్తల కుటుంబానికి పరామర్శ

సిర్గాపూర్, ఏప్రిల్ 10 : మండలంలోని పోట్‌పల్లి గ్రామానికి చెందిన మండల వైస్ ఎంపీపీ ప్రయాగ మాధవరావు పాటిల్ పెద్దమ్మ లక్ష్మీబాయి, వాసర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మహ్మద్ అఖ్తర్ ఇటీవల మృతిచెందారు. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సంజీవరావు, నాయకులు యాదవరావుపాటిల్, గ్రామస్తులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కల్హేర్, ఏప్రిల్ 10 : అనారోగ్యానికి గురై కార్పొరేట్ దవాఖానలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న పేదవారికి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక చేయూతనందించామని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఖానాపూర్ కే గ్రామానికి చెందిన బాపల్లి బాలమణికి సీఎంఆర్ఎఫ్ మంజూరైన రూ.16,500 చెక్కును శంకర్‌గొండకు అందజేశారు. నాయకులు అంజయ్యసాగర్, గోపాల్‌రెడ్డి, ప్రశాంత్‌సాగర్ ఉన్నారు.

కరణ్ మహారాజును సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

కల్హేర్, ఏప్రిల్ 10 : కృష్ణాపూర్‌లో నిర్వహించిన సప్తాహ ముగింపు కార్యక్రమానికి హాజరైన సిర్గాపూర్ మండలం అంతర్గంలోని గజేంద్ర ఆశ్రమ పీఠాధిపతి గజేంద్ర భారతి కరణ్ మహారాజును నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోట్‌పల్లిలో పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జడ్పీటీసీ, ఎంపీపీ

ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, ఏప్రిల్ 10: నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్‌పేట్‌లో దుర్గాభవానీ ఉత్సవాలను పురస్కరించుకుని 2వ వార్డు కౌన్సిలర్ స్వప్న అభిషేక్ శెట్కార్ ఏర్పాటు చేసిన ఉచిగ మజ్జిగ కేం ద్రాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మె ల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యే క పూజలు చేశారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నారాయణఖేడ్ మండలం జి.హుక్రానా మాజీ సర్పంచ్ ఆశీర్వాదం ఇటీవల మృతిచెందాడు. బుధవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల కో-ఆప్షన్ సభ్యుడు నవాబ్, సిర్గాపూర్ మండలాధ్యక్షుడు సంజీవ్ రావు, జడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, నాయకులు యాదవ రావు ఉన్నారు.

యాచకురాలికి అంత్యక్రియలు

బొల్లారం, ఏప్రిల్ 10 : అనాథగా మృతి చెందిన ఓ యాచక మహిళ మృతదేహానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో నివసించే నిజామాబాద్ జిల్లాకు చెందిన పద్మ (55) కొన్నేండ్లుగా స్థానికంగా యాచక వృతిని సాగిస్తూ జీవనం కొనసాగిస్తోంది. బుధవారం కాలనీలోని పోచమ్మ ఆలయ మెట్లపై విగతజీవిగా పడి ఉండడంతో వార్డు కౌన్సిలర్ గోపాలమ్మ మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది యాచకురాలికి అంత్యక్రియలు నిర్వహించారు.

స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

దౌల్తాబాద్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

హత్నూర, ఏప్రిల్ 10 : లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పోలీ సు అధికారులు తెలిపారు. బుధవారం హత్నూర మండలం దౌల్తాబాద్‌లో 140 మంది సాయుధబలగాలతోపాటు పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఏఆర్ డీఎస్పీ నరేందర్, జిన్నారం సీఐ సుధీర్‌కుమార్ మా ట్లాడుతూ ఓటుహక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని సూచించారు. కార్యక్రమంలో హత్నూర, గుమ్మడిదల ఎస్సై లు సుభాష్, మహేశ్వర్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

శిశుగృహా పరిసరాలను పరిశీలించిన న్యాయమూర్తి హన్మంతరావు

సంగారెడ్డి, ఏప్రిల్10 : అభం శుభం తెలియని చిన్నపిల్లలపై సంరక్షణ అధికారులు ప్రకత్యేక శ్రద్ధ చూపించి అన్ని రకాల వసతులు కల్పించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హన్మంతరావు సూచించారు. బుధవారం పట్టణంలోని శిశుగృహ, సఖీ కేంద్రాలను సందర్శించి ఆయా కేంద్రాలలో బాధితులకు ఏర్పాటు చేసిన వసతులు, భోజనంపై తనిఖీ చేశారు. న్యాయమూర్తి వెంట శిశుగృహ, సఖీ కేంద్రాల అధికారులు ఉన్నారు.

పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

అందోల్, ఏప్రిల్ 10 : అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరూ పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని మున్సిపల్ అధికారులు అదేశించారు. బుధవారం మున్సిపల్ అధికారులు రోడ్లపై చెత్తను కాల్చే వారికి హెచ్చరించి, మురుగు కాల్వలను కార్మికులతో శుభ్రం చేయించారు. అనంతరం మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ పడేసి పట్టణ అపరిశుభ్రతకు కారణం కాకుడదని వివరించారు. రోడ్లపై ప్లాస్టిక్‌ను కాల్చితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

జోగిపేటలో మురుగు కాలువను శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

అక్రమ నిర్మాణాల కూల్చివేత

జిన్నారం, ఏప్రిల్ 10 : ఖాజీపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనంబర్ 181 ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చేశారు. 181 సర్వేనంబర్‌లో రాత్రిపూట దొంగచాటుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు వచ్చిన సమాచారం మేరకు తహసీల్దార్ ఎం. భిక్షపతి ఆదేశాలతో ఆర్ఐ జయప్రకాశ్‌నారాయణ ప్రభుత్వ భూమిలో నిర్మించిన వాటిని జేసీబీతో కూల్చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవన్నారు. అసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, ఏప్రిల్10 : ప్రభుత్వభూముల్లో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేయించారు. మండలంలోని అన్నారం గ్రామంలో స్థానికుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్ గంగాభవాని, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, జీపీ కార్యదర్శి సంగీత, పోలీస్ అధికారుల సాయంతో రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జేసీబీ యంత్రాలతో కూల్చివేయించారు. సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గొర్రెల కాపరులను ఆదుకుంటాం..

మనూర్, ఏప్రిల్ 10 : మండలంలోని బెల్లాపూర్ గ్రామంలో కుక్కల దాడిలో 60 గొర్రెలు మృతిచెందాయి. ఈ సందర్భంగా గొర్లు, మేకల పెంపకందార్ల రాష్ట్ర అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి బుధవారం సంఘటన స్థలానికి వెళ్లి బాధిత గొర్రె కాపర్లను పరామర్శించారు. నష్టపోయిన వారికి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు ఓంప్రకాశ్, కృష్ణ, దత్తుగొండ, బీరుగొండ, గ్రామస్తులు ఉన్నారు.

మహనీయుల బాటలో నడవాలి

సంగారెడ్డి, ఏప్రిల్ 10 : భారత రాజ్యాంగాన్ని సాధించి దేశ ప్రజలకు స్వేచ్ఛ కల్పించిన మహనీయుల బాటలో నేటి యువత నడవాలని, వారిని స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సేవలు అందించాలని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యోక్షుడు రాహుల్ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని యూత్ కార్యాలయంలో మీ డియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో యూత్ సభ్యులు అఖిల్, రఘు, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హెల్పింగ్ హ్యాండ్స్

రంజాన్ తోఫాల పంపిణీ

రామచంద్రాపురం : ముస్లింలకు రంజాన్ తోఫాలను అందజేస్తున్న కాల్వగడ్డ రాజ్‌కుమార్

న్యాల్‌కల్, ఏప్రిల్ 10 : ముస్లింల పవిత్ర రంజాన్ మాసం బుధవారంతో ముగియనున్నది. నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు చివరి రోజు గురువారం ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ చేసిన తర్వాత రంజాన్ పండుగ శుభకాంక్షలను తెలుపుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా రంజాన్ పండగ ప్రత్యేక ప్రార్థనాలు చేసేందుకు మండలం, ఆయా గ్రామాల్లోని ఈద్గా లు, మసీదులను శుభ్రం చేసి సున్నం, రంగులతో అలకరించి విద్యుత్ దీపాల కాంతులతో శోభాయానంగా తీర్చిదిద్దారు.

రామచంద్రాపురంలో..

రామచంద్రాపురం, ఏప్రిల్ 10 : ముస్లింలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కాల్వగడ్డ రాజ్‌కుమా ర్, కౌన్సిలర్ రవీందర్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో ఉన్న ముస్లింలకు ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాలను అందజేశారు. కార్యక్రమంలో కొమురయ్య, బాలరాజ్, దయాకర్, ప్రవీణ్, గోపి, శ్రీధర్, రాజు, రవి, సుధాకర్, మల్లికార్జున్,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలి

సంగారెడ్డి, ఏప్రిల్10 : రంజాన్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కలబ్‌గూర్ శివారులోని ఈదాగ వద్ద రంజాన్ వేడుకలు నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు శామియానాలు సిద్ధంచేశారు.

ఉగాది వేడుకలు సాంప్రదాయానికి ప్రతీక

కవి సమ్మేళ నంలో పాల్గొన్న కవులను సన్మానించిన క్లబ్ సభ్యులు

సంగారెడ్డి, ఏప్రిల్ 10 : ఉగాది వేడుకలు మన సాంప్రదాయానికి ప్రతీకలని, రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించి కొత్త పనులు చేస్తారని మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణం శాంతినగర్‌లోని సెయింట్ అంథోనీస్ డిగ్రీ కళాశాలలో ఉగాది ఉత్సవా లు నిర్వహించారు. వివిధ రంగాల్లో సేవలు చేసిన వారికి ఉగాది పురస్కారాలను అందజేశారు. సమ్మేళనంలో పూర్ణ కృష్ణ, యాదవాచార్యులు, నాగేశ్వర రాఘవేందర్రెడ్డి, మహ్మద్ షరీఫ్, వడ్ల సాయిలు ఉన్నారు. పురస్కారాలు పొందిన వారిలో వైజయంతి చక్రవర్తి, సెయింట్ విద్యాసంస్థల అధినేత సాలమన్‌రెడ్డి, యోగా గురువు సోమలింగం తదితరులు ఉన్నా రు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి అధ్యక్షుడు నాగిరెడ్డి, కార్యదర్శి కిషన్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ గోపన్నగారి చంద్రశేఖర్, కార్యదర్శి రమేశ్, అం జయ్య, పాండు రంగం, భూ మయ్య, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోచాపూర్‌లో ఘనంగా రథోత్సవం

పోచాపూర్‌లో రథోత్సవాన్ని నిర్వహిస్తున్న గ్రామస్తులు

సిర్గాపూర్, ఏప్రిల్ 10 : మండల పరిధిలోని పోచాపూర్ గ్రామ దేవత దుర్గామాత ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా గ్రామస్తులు రథోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకొన్నారు. స్థానిక కాశీనాథ మందిరం నుంచి రథాన్ని దుర్గామాత ఆలయం వరకు ఊరేగిం పు నిర్వహించారు. అంతకు ముందు రథం ఎదు ట భక్షాలు, ఆహారాన్ని నైవైద్యంగా సమర్పించి రథోత్సవాన్ని చేపట్టారు.

రంజాన్ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, ఏప్రిల్ 10 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పటాన్‌చెరులో ఎమ్మెల్యే మాట్లాడారు. రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు.

పీసీబీ అధికారుల తనిఖీలు

బొల్లారం, ఏప్రిల్ 10 : బొల్లారం పారిశ్రామికవాడలో పీసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇటీవల పారిశ్రామికవాడలోని శ్రీ సూర్యచంద్ర మినరల్స్ పరిశ్రమ నుంచి డస్ట్ పొల్యూషన్ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయని వచ్చిన ఫిర్యాదుల మేరకు బుధవారం పీసీబీ ఏఈ అజయ్ తనిఖీలు నిర్వహించారు. అనంతరం పారిశ్రామికవాడలో విచ్చలవిడిగా ఘన వ్యర్థాల పారవేత, కాల్చివేతలను పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సదరు పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని అధికారి తెలిపారు.

రసవత్తరంగా కుస్తీపోటీలు

నాగలిగిద్ద, ఏప్రిల్ 10 : సంగారెడ్డి జిల్లా నాగలిగిద్ద మండలం మావినెల్లి గ్రామం లో ఉగాదిని పురస్కరించుకొని కుస్తీ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం కుస్తీపోటీలు నిర్వహించారు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి తరలివచ్చిన మల్లయోధులు పోటీపడ్డారు. విజేతలకు నగదు పారితోషికం అందజేశారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT ZAHIRABAD
OS.No. 208 of 2022

Between:
Smt. A.Shobharani ...Plaintiff
AND
Smt. Kothapally Dastamma and others ...Defendants

NOTICE

To
1. Kothapally Janardhan Reddy, S/o. Bhumreddy, Age: 40 years, Occ: Agrl.
2. Kothapally Aruna, W/o. Sangareddy, Age: 40 years, Occ: Agrl.
3. Smt. Mamatha, W/o. Gopal Reddy, Age: 38 years, Occ: Agrl.
4. S.Vijay Laxmi, W/o. Janardhan Reddy, Age: 24 years, Occ: Agrl.

All are R/o. H.No. 1-109, Boppanapally (V), Mandal Jharasangam, Dist. Sangareddy, T.S. ...Defendant-4, 6, 8 & 9

Sir / Madam,

Please take notice that the above named plaintiff has filed a suit for partition and separate possession against the defendant No. 1 to 16 in respect of suit schedule property, Sy.No. 15/A, 1 to 3, 53/2,84/Aa to e, 85/A, E&U, 101/A/A, 102/AA/A, 105/E/a, 149/, 160/A/1 and 162/AA1, total an extent of Ac. 23-22 gts., situated at Boppanapally (V), for claiming her 1/7th share in the suit land, before the Hon'ble Junior Civil Judge at Zahirabad. The said case is posted for your appearance on 03-05-2024.

Therefore, I hereby call upon you to be appear before the Hon'ble Court either in person or through advocate on the said date on 03-05-2024 at 10.30 A.M. duly instructed by you, failing which the matter will be heard and determined set exparte in your absence.

// By order of the Court//
Sd/- **(P. Mahadev),** Advocate
Zahirabad, **Cell No. 6303858256.**
Sangareddy, Date: 09-04-2024.

PUBLIC NOTICE

My client Mr. Nunna Venkata Posi Koteswara Rao, S/o. Nunna Vishnu Murthy, R/o. Flat No. 202, Plot No. 27, Sivapriya Serenity, NRSA Colony, Hydernagar, Kukatpally, Medchal-Malkajgiri District-500 085 is intending to purchase the property i.e., all that the Plot bearing No. 406, admeasuring 417 Sq.yards or 348.64 Sq.mtrs. in Survey Nos. 128, 129 & 130 Parts, situated at Ameenpur Village & G.P., Ameenpur Mandal, Sangareddy District, T.S. and bounded by North: Neighbour's land, South: Plot No. 407, East: 33' Wide Road and West: Plot No. 413 from **Smt. G.Vijayasree, W/o. G.S.V.S.S. Prasad** and who having acquired through Regd. Sale Deed vide Doc.No. 6096/2004, Dated 13-05-2004, Regd. at RO Sangareddy and in turn her Vendors Mr. P. Basava Raju and P. Sattaiah acquired the same through Regd. Sale Deed vide Doc.No. 2744/1987, Dated 26-03-1987, Regd. at SRO Sangareddy from their Vendor.

If any Person or persons having any claim, right, title or interest on the above property may contact undersigned with relevant documents within 7 days hereof, failing which my client will complete the sale transaction of the said property and objections if any raised thereafter shall not be entertained and deemed to have been waived.

G.N. SATYANARAYANA,
Reg. No. (680/1991)
B. Hari Babu, N. Sudha Rani,
Padma Polirathi, K.Varun Yadav,
Advocates
Flat No. 101, First Floor,
A.S. Raju Nagar Kaman, KPHB Main,
Kukatpally, Hyderabad-500 072,
Cell # 9246100703 / 9618117703.

PUBLIC NOTICE

My client Mr. Nunna Venkata Posi Koteswara Rao, S/o. Nunna Vishnu Murthy, R/o. Flat No. 202, Plot No. 27, Sivapriya Serenity, NRSA Colony, Hydernagar, Kukatpally, Medchal-Malkajgiri District-500 085 is intending to purchase the property i.e., all that the Plot bearing No. **553,** admeasuring 267 Sq.yards or 223.23 Sq.mtrs in Survey Nos. 128, 129 & 130 Parts, situated at Ameenpur Village & G.P., Ameenpur Mandal, Sangareddy District, T.S. and bounded by North: 33' Wide Road, South: Plot No. 560, East: Plot No. 552 and West: Plot No. 554 from **Mr. Tatineni Siva Prasada Rao, S/o. Venkateswara Rao** and who having acquired through Regd. Sale Deed vide Doc.No. 40963/2022, Dated 03-12-2022, Regd. at RO Sangareddy and in turn his Vendor Smt. Nimmala Nimisha acquired the same through Regd. Sale Deed vide Doc.No. 5413/2022, Dated 10-01-2022, Regd. at SRO Sangareddy from her Vendor V. Babu Reddy and also my client intending to purchase the property i.e., all that the Plot bearing No. **554,** admeasuring 267 Sq.yards or 223.23 Sq.mtrs in Survey Nos. 128/P, 129/P & 130/P, situated at Ameenpur Village & G.P., Ame